# మరమ్మత్తు చేసే మనిషి

## గొల్లపూడి మారుతీరావు

రాతిరి దేవుడు ఆ వూరికి సరిగ్గా 20 ఏళ్ళ కిందట వచ్చాడు. వచ్చిన కొత్తలో అతని తెలుగు అంతగా అర్థమయేది కాదు. రంగం నుంచి వచ్చాడు. పెద్ద మీసాలూ, బొంగురు గొంతూ, ఖాకీ నిక్కరూ, చేతిలో కాన్వాసు సంచీ– మొదట ఊరంతా తిరుగుతూ కాన్వాసు మంచాలు కుట్టేవాడు. ఒక వీధిలో అతని అవసరం గడిచాక మళ్ళీ నాలుగయిదు నెలలవరకు అతని పని రాదు. మడతమంచాల ప్రతిరోజూ ప్రతీ యింట్లోనూ మరమ్మత్తులు చేయించుకోదు. అందుకని పట్నంలో అతని ప్రతిష్ట ఒక కొండిశీకుడు ప్రయాణంలాగే వుండేది.

అతని పనిలో పెద్ద లోపం. అతని సమర్థత. ఏదో తెలిసిన వ్యాపారం కొరపడదానే ఆతృతతో చేసేపని కాదు, బతికినట్టు చేసేవాడు. చిరిగిపోయి చూడడానికి కూడా అసహ్యంగా ఉండి, ఎందుకూ పనికిరాదనుకొనే కాన్వాసు కూడా అందంగా సుఖంగా ఉండేటట్టు చేయడం అతని ప్రత్యేకత. అతను కుట్టిన మంచం సంవత్సరంవరకు ముక్కముక్కలాగా పడివుండేది. అందుకని అతని గిరాకీ ఆ సమర్థత కారణంగా తగ్గింది. అదిగో, ఈ సమయంలో కేవలం కేన్వాసు మంచాలే కాకుండా చెప్పులు కుట్టడం ప్రారంభించాడు. చెప్పులపని అతనికి అంతగా రాదు. అందుకని చేసిన పనే మళ్ళీ మళ్ళీ చెయ్యవలసివచ్చేది. పని ఎక్కువగానే ఉండేది. కేన్వాసు పనిలో అతని సమర్థత తెలిసిన వాళ్లు కుట్టిన చెప్పులు మళ్ళీ మళ్ళీ మరమ్మత్తులకి రావడం అతని ... అని గుర్తుపట్టక తను పాతుక లోపాన్ని ...సిపెట్టుకున్నారు. ఏమయితేనేం? దేశం నిజాయితీ బయటపడింది. చెప్పులు కుట్టే వ్యాపారం నిలదొక్కుకుంది.

(అతనికి రాతిరి దేవుడు అని ఎందుకు పేరొచ్చిందో చెప్పాలి. ఈ దేశం వచ్చిన కొత్తలో ఏదో బర్మా పేరు చెప్పేవాడు. బర్మా పేరు తెలుగు తల్లిదండ్రులెందుకు పెట్టారో అతను ఎక్కువ అర్థం చేసుకోలేకపోయాడు. ఎంత ప్రయత్నించినా ఆ పేరు చాలా మందికి అర్థం కాలేదు. పిలవడానికి గుర్తుండేది కాదు. మొత్తంమీద అదేదో దేవుడి పేరని చెప్పిన మీదట, ఆ దేవుడి పేరుతో పిలిచేకంటే, 'దేవుడ'ని పిలిస్తేనే మంచిదని నలుగురూ నిశ్చయించుకున్నారు. పగలంతా నాలుగు వీధులూ తిరిగి బేరాలు చూసుకొనేవాడు. దొరికిన పని అప్పుడు చేసేవాడు కాదు. సాయంకాలం దాకా అన్ని పనులూ పోగుచేశాక, పని చెప్పిన వాళ్ళలో ఎవరి యింటి వసారా శుభ్రంగా కనిపిస్తే అక్కడికి మంచాలూ, కేన్వాసు గుడ్డలూ అన్నీ తెచ్చిపెట్టుకుని రాత్రివేళ పని ప్రారంభించేవాడు. ఆ రాత్రికి ఆ యింటివాళ్ళు యింత అన్నం పెడితే తిని, ఏ రాత్రికో పని పూర్తి చేసుకుని, అక్కడే పడుకొనేవాడు.

మం ఆ వూళ్ళో మరో దేవుడున్నాడు–కూరగాయల బండిమీద అమ్ముకొనే దేవుడు. వాడికి స్థూలంగా కూరల దేవుడనీ, పగలు దేవుడనీ పేరు. ఇతను మాత్రం రాతిరి దేవుడుగా నిలిచిపోయాడు.

వచ్చిన కొత్తలో– అప్పటికే 39, 40 ఏళ్లుంటాయి. నవనవలాడుతూ పాతికేళ్ళ వాడిలాగ కనిపించేవాడు. రెడ్డిగారి వసారాలో పడుకొనే రోజుల్లో (రెడ్డిగారికి చిన్న హోటలుంది. వారి హోటల్లో "మడత మంచములు అద్దెకి యివ్వబడును" అనే బోర్డు వుంది. ఆ బోర్డుకి గిరాకీ వుంది.) ఆ యింటికెదురుగా వుండే పీరు సాయిబు మసీదులో పాచిపని చూసే నాతియాబీతో పరిచయం ఏర్పడింది. నాతియాబీ చకచకలాడుతూ వర్షపు సాయంకాలం ముసిరే దీపపు పురుగులంత ఉత్సాహంగా వుండేది. మసీదులో పెట్టే ఊదొత్తుల వాసనంతా దాని శరీరంమీదే వుండేది. ఎప్పుడూ కిళ్ళీ వేసుకొని పెదాలు నాలుకతో ఎరుపు చేసుకొనేది. దాని శరీరానికి వయస్సు తొందరపడి వచ్చేసినట్టు వయస్సు కంటె శరీరం ఆవేశపడి ఎదిగిపోయినట్టూ కనిపించేది. ఏమయినా నాతియాబీ ఆ రోజుల్లో ఆ వీధి వీధంతటికీ పెద్ద అందకత్తె.

రెడ్డిగారి వసారావల్లకాక, ఆయన హోటల్లో మడతమంచాల అవసరాన్ని బట్టి కాక, నాతియాబీ అందం కారణంగా కూడా రాతిరి దేవుడు అక్కడ తరుచు ఉండేవాడు. రోజూ పనంతా ముగించుకొని కోటవీధి పొలిమేరలో రూపాయిచ్చి 'జలతారు కిళ్ళీ' నాతియాబీకోసం కట్టించి తెచ్చేవాడు.

మెల్లగా తనకోసం ఒక మడత మంచం కుట్టుకున్నాడు రాతిరిదేవుడు. ఆ మంచంమీదకి తరుచు తరలిపోతూండేది నాతియాబీ.

భారతదేశాన్ని బర్మా జయించిందంటే కొత్త చికాకుగా వుంటుంది. పాకిస్తాన్ ఓడించిందంటే కాస్త చిన్నతనంగా వుంటుంది. కాని తెల్లదొరలు గెలిచారంటే కాస్త తృప్తిగా వుంటుంది. ఎందుకు? ఆ ఓటమికంటె ఓటమికి కారణమయిన వ్యక్తిత్వాయి ఆ సంఘటనకి ఒకదేటునో, గోటునో ఇస్తుంది. నాతియాబీని ఏ నాసిరకం రెల్వే కళాసీవో, ఏ బేకరీ కుర్రాడో తగులుకుంటే నలుగురూ బాధపడేవారేమో కాని రాతిరి దేవుడనగానే అదేదో సహజమయిన విషయంలాగ నలుగురూ ఆనందించారు. ఈపని యింతకాలం ఎందుకు ఆలస్యమయిందా అన్నట్టు కాస్సేపు విస్తుపోయారు. వాళ్ళిద్దరూ కబుర్లు చెప్పుకోగా చూసినవాళ్లు, ఈ సృష్టిలో అందానికి జరగవలసిన సరైన న్యాయం జరుగుతోందని ఆనందపడ్డారు. అవినీతికి అర్థం పది మందికీ అసాధ్యమయినదీ, ఒకడు సాధించగలిగినదీను. నీతికి అర్థం పదిమందికి సాధ్యమయినదీ, ఒకడు సాధించలేనిదీను. ఏమయినా నాతియాబీ రాతిరిదేవుడు వ్యవహారాన్ని ఎవరూ

ఉన్నట్టుండి ఓరోజు రాతిరి దేవుడు మరీ ఆనందంగా ఎగిరి గంతేశాడు– –పోస్టుమాన్ ఇచ్చిన ఒక వుత్తరం పట్టుకొని. విషయం ఏమిటంటే నాతియాబీ ఉత్తరం రాసింది. తను ఎక్కడికీ పోలేదట ఔరంగాబాద్ వెళ్లానని.



శోకాలులాగ చెప్పుకోలేదు. అతి సహజమైన పరిణామంలాగ అంగీకరించాడు.

తర్వాత తర్వాత రాతిరిదేవుడు రెడ్డిగారి వసారాలోనే ప్రతిరాత్రి పనిచేసేవాడు. చెప్పుల పని మరీ ముమ్మరంగా సాగేరోజుల్లో రెడ్డిగారి యింటిముందే రోడ్డుపక్క చిన్న దుకాణం తెరిచాడు. ఊరంతా తిరగడం తగ్గించాడు. ఇందుకు ఊళ్ళో వాళ్ళు కొందరు బాధపడ్తారు. అతని అవసరం వచ్చినప్పుడు అప్పుడి వాడి దగ్గరికి రాక తప్పడంలేదు.

వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకొన్నారా? ఒక యింట్లో కాపరంచేస్తున్నారా? యిలాంటి ఆలోచనలు ఎవరికీ రాలేదు దాదాపు తొమ్మిదేళ్ళ దాకా. నాతియాబీకి కడుపూ, కాలూ ఏమీ రాలేదు వస్తే వచ్చేదేమో? కాని ఒకరోజు ఉన్నట్టుండి నాతియాబీ కనిపించడం మానేసింది. ఆ వూరికి కాటాకు స్త్రీ పందాలకి వచ్చిన ఉస్మాన్‌సాయిబు వెళ్ళిన మర్నాటినుంచీ నాతియాబీ జాడ ఎవరికీ తెలీలేదు. అంతవరకు నాతియాబీ రాతిరి దేవుడు పెళ్ళి గురించి నలుగురూ ఎలాగయితే ఆలోచించలేదో యిప్పుడు ఉస్మాన్‌సాయిబు లేపుకుపోవడాన్ని అంతగా పట్టించుకోలేదు.

ఆ రాత్రే రాతిరి దేవుడికి మొదటిసారిగా గుండెపోటు వచ్చింది. అప్పుడు వూరిలో వాళ్ళు కొందరు కలవరపడ్డారు, నాతియాబీ గురించి కాదు, రాతిరి దేవుడు గురించి. రెడ్డిగారు స్వయంగా కారులో తీసుకెళ్ళి ఆసుపత్రిలో చేర్చారు. అంతకాలం నాతియాబీ వాడితో కాపరం చేశాక లేచిపోతే రాతిరి దేవుడు బతకడని నలుగురూ చెప్పుకున్నారు. దాన్ని నమ్మి దాని పేరుమీద వాడు యిన్ని సంవత్సరాలుగా దాచిన నాలుగువేల రూపాయలు తీసుకొని పారిపోయిందని చెప్పినప్పుడు నలుగురూ మొదటిసారిగా నాతియాబీని తిట్టారు.

"అలాంటి ముండ కోసం నువ్వు ఆరోగ్యం పాడుచేసుకుంటావెందుకురా" అని రెడ్డిగారు మందలించారు రాతిరి దేవుడిని. ఆ మాటలకి రాతిరి దేవుడు నరాలన్నీ బిగుసుకుపోయినట్టు గిలగిలలాడాడు. బొటబొట కళ్ళనీళ్ళు కార్చాడు. జరిగినదానికి బాధతో కాదు, నాతియాబీని అంత మాట అన్నందుకు.

"బాన్నేం అనకండి బాబూ. అది దేవత!" అన్నాడు. వాడిపరిసితి చూసి యింకేం మాట్లాడకుండా అక్కడినుంచి వెళ్ళిపోయారు రెడ్డిగారు.

నువ్వు జరిగినదానికి సానుభూతి చూపు, చూపకపో, కాని నాతియాబీని పల్లెత్తి మాట అంటే గిలగిలా కొట్టుకుపోయేవాడు. రాతిరి దేవుడు ఆమెపట్ల వాడి విశ్వాసాన్ని తెలుసుకొంటున్నకొద్దీ నాతియాబీమీద కోపం నలుగురికీ పెరిగిపోయేది. అటువంటి ఉత్తముడిని వదిలిపోయినందుకు అసహ్యించుకొనేవారు.

నలుగురి నోళ్ళలోనూ తన ప్రే సి 'నాతి యాబీ' పడకుండా ఉండాలంటే, తనే చెయ్యాలి. ఈ సంఘటనవల్ల తనేం నష్టపో పని నలుగురూ అనుకునేటట్టు చెయ్యాలి. ఆసుపత్రి నుంచి వచ్చాక రాతిరి దేవుడు దిగు గా కాని, కంటతడి పెట్టుకొంటూండగా కాని చూసిన వాడెవడూ లేదు. ఇదివరకటికంటే ఎక్ వ ఆనందంగా కనిపించేవాడు. ఎన్నాళ్ళకిం గో మానేసిన అలవాటు మళ్ళీ ప్రారంభించాడు. ఇంటింటికీ వెళ్ళి బేరాలు తెచ్చుకొనేవాడు. త్వరలో నాతియాబీ జ్ఞాపకాల నుంచి తేరుక న్నందుకు ఒకవిధంగా నలుగురూ ఆనందించా .

ఉన్నట్టుండి ఓరోజు రాతిరి వుడు మరీ ఆనందంగా ఎగిరి గెంతేశాడు— స్టుమాన్ యిచ్చిపోయిన ఒక ఉత్తరం పట్టుకొని విషయం ఏమిటంటే నాతియాబీ ఉత్తరం రా ంది. తను ఎక్కడికీ లేచిపోలేదనీ, తన దూరప చుట్టాన్ని చూడడానికి ఔరంగాబాదు వచ్చా ి ఆయన బాగవగానే బయలుదేరి వచ్చేస్తాన ి రాసింది. ఊళ్ళో తనకు తెలిసినవాళ్ళంద కీ పేరు పేరునా చెప్పాడు.

"మరి ఎత్తుకుపోయిన నాలుగు ల రూపా యల మాటేమిటి?"

"నేను సంపాదించింది దాని సొమ్ము కాదా బాబూ—ఎత్తుకుపోవడం ఎలా అవు ంది?"

"మేన మావ మంచం మీదున్నా డని తెలిసి ఆర్చులకి తీసుకెళ్ళిందట" అన్నాడు.

ఆమె చర్య ఎలావున్నా, ఆ చ్యని వాడు ఔదార్యంతో అర్థంచేసుకోవడం అందరికీ నచ్చింది. నాతియాబీ మంచి చెడ లా వున్నా రాతిరి దేవుడు ఆనంద పడుతున్న కు, అది మళ్ళీ వాడి దగ్గరికి తిరిగి వస్తున్నం కు సంతో షించారు. ప్రతివారం వరస తప్పక ండా వాడికి ఉత్తరం వచ్చేది. ఆ ఉత్తరాల్లో నా యాబీ కన పరచే ప్రేమ, తిరిగి రావాలనే ఆ ృత చూసి అందరూ మె పట్ల తమ అభిప్రాయా లు మార్చుకొ న్నరు.

"మేమే పొరబడ్డాంరా. నిజంగా అది మంచి పిల్లే. ఏ యినా నువ్వు అదృష్ట వంతుడివి" అని రెడ్డిగ రు మెచ్చుకున్నారు. తన నాతియాబీ యీ విధం వాళ్ళ సదభిప్రాయాన్ని సంపా దిందుకో లిగినందుకు ఆ సందర్భాల్లో రాతిరి దేవుడు ముఖం గర్వంతో వెలిగిపోయేది.

ఏమయి ా రాతిరి దేవుడు యిదివర కంతటి వ్యాపారా ్ని తగ్గించేశాడు. ఎవరయినా "ఏరా? దుకాణం యీమధ్య తరుచు తెరవడం లేదు?" అంటే న "నా కెందుకు బాబూ అంత సంపా దన? మ ) నాతియాబీ రానివ్వండి. అప్పుడు మళ్ళీ ఓ ట్టు పడతాను" అనేవాడు.

"ఎప్ప ొస్తుందేమిటి?"

"ఇదిగ ఈ రంజాన్ గడిచాక వచ్చేస్తా నంది. వాళ్ళ మావయ్య యిప్పుడు కొంచెం నయమేన ."


"పోనీ నువ్వా వెళ్ళి చూసిరాలేకపోయావా?

"వెళ్ళే వాడినే బాబూ. కాని యిక్కడ, బొత్తిగా పని చెడుతుంది. తీరా నే వెళ్ళాక ఎలాగూ వ్చావుకదా అని వాళ్ళ మామయ్య అక్కడేఉ ాచేస్తాడేమోనన్న భయంనాతియాకి 'నాకిక్క ఉండాలని లేదు. నువ్వు రాకు. నేనే వచ్చే స్తాను" అని రాసింది బాబూ."

ఎప్పుడ చూసినా రాతిరి దేవుడు కళకళ లాడుతూ ఉండేవాడు. పని తగ్గించినా ఆదాయం బాగానే ఉ డేదేమో, మధ్య మధ్య కల్లుపాకలో చేరి కా స్త మందు వేసేవాడు.

"ఒరేర ! నాతియా వస్తే నిన్ను చంపే స్తుందిరో " అని ఎవరయినా హెచ్చరిస్తే—

"అదొ స్తే తాగడానికి మాత్రం నాకు వైమెక్క కుంటుంది భాయ్! అందుకే జీవితా నికి సరిప డా యిప్పుడే తాగేస్తున్నాను" అనే వాడు. ఆ సందర్భాల్లో వాడి హాస్యం, ఎప్పుడూ



## కులం?

బస్‌లో ప్రయాణం చేస్తున్నారు అరవై ఏళ్ళ ఆచారిగారు.

"నాయనా నీదేకులం?" ప్రక్కనున్న కుర్రాడ్ని అడిగారు.

"మీరు కాలేజీలో సీటు ఇప్పిస్తానంటే బి. సి, ఉద్యోగం ఇప్పిస్తానంటే ఎస్. సి. పిల్లనిస్తానంటే ఎఫ్.సి." అన్నాడా కుర్రాడు గుక్క తిప్పుకోకుండా.

—ఎ. నాగేశ్వరరావు (వరంగల్)

నవ్వుతూ నవ్విస్తూ ఉండేవాడి ధోరణి అందర్ని ముచ్చట కలిగించేది. నాతియాబీతో కలిసివున్న రోజుల్లో వాడు ఎంత ఆనందంగా ఉండేవాడో ఎవరికీ గుర్తు లేదు. కానీ యిప్పుడు ఆవిడ పేరు చెప్తేనే అతని కళ్ళల్లో కనిపించేవెలుగు చాలా అబ్బురంగా వుండేది.


వారాలూ, నెలలూ గడిచిపోయాయి. సంవత్సరం దాటిపోయింది. ఉత్తరాలు వస్తున్నాయి. కాని నాతియా రాలేదు. నలుగురూ అనుమానంగా రాతిరి దేవుడితో అన్నారు. "ఒరేయ్! నీకు యిలా ఇచ్చకపు కబుర్లతో ఉత్తరాలు రాస్తూ వాడితో కులుకుతోందేమో" అని.

"ఛఛ అదలాంటి మనిషికాదు." అని ఖచ్చితంగా అన్నాడు రాతిరి దేవుడు.

ఈసారి ఉత్తరం వచ్చినప్పుడు ప్రత్యేకంగా ఒక పేరా చదివి వినిపించాడు. "నెలలు గడచిపోతున్నాయి. నేను రాలేదని కోపం, అనుమానం రావచ్చు. అన్నీ సరిగ్గా ఉంటే నాలుగు నెలల కిందటే నీ దగ్గర ఉండేదాన్ని. రావాలనుకుంటూంటే మా అత్త చచ్చిపోయింది. మావయ్య మరీ డీలా పడిపోయాడు. అతను కోలుకున్నాక వచ్చేస్తాను. నన్నర్థం చేసుకో" అని రాసింది.

నలుగురూ అర్థం చేసుకున్నారు. నాతియాబీ త్వరలో తిరిగి వస్తుందనీ, మళ్ళీ రాతిరి దేవుడు పాతవ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలుగా ప్రారంభిస్తాడనీ అంతా అనుకున్నారు.

అదిగో ఆ సమయంలోనే మళ్ళీ రాతిరి దేవుడికి గుండెపోటు వచ్చింది. ఈసారి రావడం రావడం తీవ్రంగా వచ్చింది. రెడ్డిగారు, మిగతా హితులూ అంతా ఆసుపత్రికి చేర్చారు. నాతియాకి ఒక టెలిగ్రాం యిస్తే వచ్చి ఆసుపత్రిలో వాడి పక్కన వుంటుందని అంతా అనుకున్నారు. అదివుంటే త్వరగా కోలుకొంటాడు కూడాను.



వాడికి కాస్త తెలివిరాగానే ఆ మాట వాడికి చెప్పారు. అడ్రసు యివ్వమన్నారు. వాడు చిరునవ్వు నవ్వాడు.

"ఏం బాబూ? నా జబ్బు గురించి దానితో చెప్తారా? వద్దు బాబూ వద్దు. దీనికింత భయం ఎందుకు? వారంలో కోలుకుంటాను. నాతియా వచ్చేసరికి పెళ్ళికొడుకులాగ తయారయి దానికి ఎదురు సన్నాహం వెళ్తాను." అన్నాడు గర్వంగా.

వాడిలో ఆ ఆత్మవిశ్వాసం, కోరికా, దృఢ నిశ్చయం కనిపెట్టిన వాళ్ళంతా తప్పక సాధిస్తాడని అనుకున్నారు. కాని ఈసారి మంచం మీంచి లేవలేదు. మరో పదిరోజులకి చచ్చిపోయాడు రాత్రిదేవుడు. అతన్ని తెలిసిన వాళ్ళంతా చాలా బాధపడ్డారు. రెడ్డిగారయితే యింట్లో మనిషి పోయినట్టే ఏడుస్తున్నారు. ఇప్పుడయినా నాతియాబీకి చెప్పాల్సిన బాధ్యత వుందని వాడి యిల్లంతా వెదికారు. పాత ఉత్తరాలమీద ఔరంగాబాదు అడ్రసు కనిపిస్తుందేమోనని. కాని ఎక్కడా దగ్గరా ఒక్క ఉత్తరంకూడా కనిపించలేదు.

ఇలా వుండగా మూడోనాడు అంటే రాత్రిదేవుడు చచ్చిపోయిన తర్వాత మూడోనాడు నాతియాబీ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. రెడ్డిగారు ఆత్రుతగా ఆ ఉత్తరం విప్పిచూశారు


"మావా, పదిమందీ ఏమనుకున్నా నువ్వేం దిగులు పెట్టుకోకు. ఇక్కడ ఉంటున్నన్నమాటే కాని నా మనసంతా నీమీదే వుంది. ఈ ముసలాడి బాధ వదిలిపోతే ఏకంగా అక్కడికే వచ్చేస్తా. నీకోసం ఓ సిల్కు చొక్కా గుడ్డ కొన్నాను అది కుట్టించుకు నువ్వు నిలబడ్డావంటే రంగంనుంచి దిగిన దొరలాగ వుంటావు. నాకోసం ఎదురు చూడు మావా" అని రాసింది.

ఉత్తరంమీద హైదరాబాదు పోస్టల్ సీలువుంది. అడ్రసులేదు. రెడ్డిగారికి కాస్త ఆశ్చర్యం కలిగించింది. ఔరంగాబాదులో నాతియాబీ ఉందని రాత్రి దేవుడు చెప్పేవాడే, మరి ఉత్తరం హైదరాబాద్ నుంచి వచ్చింది? బహుశా మావయ్యకి రోగం ముదిరి పట్నం తీసుకువచ్చారేమో, అంతకుముందు రాసిన ఉత్తరాల్లో ఆ విషయం రాసిందేమో. ఏమయినా హైదరాబాద్ మహానగరంలో నాతియాకోసం ఎక్కడని వెదకడం? రాత్రిదేవుడు పోవడంకన్నా, నాతియాకి చెప్పలేదన్న బాధ అతని హితుల మనస్సుల్లో చాలాకాలం వుండిపోయింది. రాత్రిదేవుడు పోయాక కూడా నాలుగయిదు నెలలపాటు నాతియా దగ్గర్నుంచి ఉత్తరాలు వచ్చేవి-ఏక్షణాన్నయినా తను రావచ్చునని రాసినవి వస్తే ఈ దుర్వార్త చెప్పాల్సి వస్తుందని నలుగురూ బాధపడ్డారు. ఆమెకోసం ఎదురుచూశారు. కాని ఆమె రాలేదు క్రమంగా ఉత్తరాలూ రావడం మానేశాయి

మెల్లగా రాత్రిదేవుడు ప్రజల మనస్సుల్లోంచి తొలగిపోతున్నాడు. ఈ సమయంలో ఉన్నట్టుండి మస్తాన్ సాయిబుతో కలిసి నాతియాబీ వూళ్ళోకి దిగింది మరో కాటాకు స్టేషన్‌లో మస్తాను వూరొచ్చాడు. అతనితోనే వున్న నాతియాబీని మొదట ఎవరూ పోల్చుకోలేకపోయారు. శరీరం బాగా పెరిగి, కళ్ళనమలడం వల్ల బుగ్గలు రెక్కి, కళ్ళు మరింత చిన్నవయి-బాగా మారిపోయింది తీరా ఒకరిద్దరు గుర్తుపట్టాక వూరూవాడంతా గుప్పుమంది - ఇంకా నాతియాబీ మస్తానుసాయిబుతోనే ఉంటోందని

ఎవరో అడిగారు—

"ఏమే? వాడు-ఆ రాత్రిదేవుడు-చచ్చేదాకా



ఎలారా ?

"మా ఆవిడ పుట్టింటికెళ్ళి రెణ్ణెల్లయింది. ప్రతి ఉత్తరంలోనూ నేను రాత్రుళ్ళు ఇంట్లోనే వుంటున్నాననీ నవలు చదువుకుంటున్నాననీ రాశాను. రేపు ఆవిడ దిగుతోంది. ఎలారా రాజూ ?"

"వస్తే రానీ. ఎందుకలా భయపడ్డావ్ ?"

"భయం కాక మరేమిట్రా! నిన్న వచ్చిన కరెంట్ బిల్లు చూడు.- రెండు నెలలకీ కేవలం రూపాయిన్నరే అయింది ఇప్పుడెలారా ?"

—ఎమ్. అశోక్ (రామానంతపూర్)

నీకోసం ఎదురుచూశాడు. అన్ని ఉత్తరాలు రాసినదానివి, వాడిని ఒక్కసారి చూడడానికి రావాలనిపించలేదా ?" అని

రాత్రి దేవుడు పోయాడని విని నాతియాబీ ఆశ్చర్యపోయింది కాని భోరుమనలేదు. ఉత్తరాలు రాయడం గురించి విని "ఏంటీ? నేను వాడికి ఉత్తరాలు రాశానా?" అంది నిర్ఘాంతపోతూ. "అదేమిటలా ఆశ్చర్యపోతావు. ఎంత ఉత్తరాలు విన్నాం. వాడే స్వయంగా చదివి వినిపించేవాడు కూడానూ!" అన్నారు కొందరు.

అప్పుడు చెప్పింది—

"ఈవూరొదిలి పోయాక వాడిమాటే నాకు తెలీదు-వాడికి నేను ఉత్తరం రాయడమేంటి? మామతంలో పెళ్ళాడాలని మా అన్న చావగొడితే మస్తానుతో ఆరోజు వెళ్ళిపోయాను అంతే. ఆతర్వాత రాత్రిదేవుడు సంగతి నాకు తెలీదు." అంది

అందరూ నిర్ఘాంతపోయారు. మరి ఆ ఉత్తరాలన్నీ ఎక్కడినుంచి వచ్చినట్టు?—

ఉత్తరానికి పదిరూపాయలు ఖర్చుపెట్టి, తెలిసిన మనిషిచేత రాత్రి దేవుడు వారంవారం శ్రద్ధగా పెంచిన నాతియాబీ వ్యక్తిత్వం ఆనాటితో కూలిపోయింది. జీవితమంతా పీలికలయిన కాన్వాసు ముంచాల్ని మరమ్మత్తు చేసే రాత్రి దేవుడు, ఒక్కసారి తునాతునకలయిన వ్యక్తిత్వానికి అతుకువేసి చాలాకాలం కాపాడాడు

రాత్రిదేవుడు కష్టపడి పెంచిన ఆమె వ్యక్తిత్వం నలుగురి నోళ్ళలో వాడు పోయిన పది నెలలకి చచ్చిపోయింది. *


ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలు

ఓటర్ల జాబితా తయారు

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగ గ్రామ పంచాయతీలకు ఓటర్ల జాబితా తయారు చేయబడుతూంది.

1978 జనవరి 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసినవారు ఈ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి అర్హులు.

1978 అక్టోబరు 8వ తేదీనుండి నవంబరు 1వ తేది లోపల ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వస్తారు.

వెంటనే మీ పేరు నమోదు చేసుకోండి.

(DIPR-841/78)